1-5-1992 శుక్రవారం 12 పేజీలు సంపుటి :63 సంచిక :18 విడిప్రతి : రు. 1.50 లు

Regd. No. H.N.L. 18

# జమీన్‌రైతు

కలర్ ఆటో జెరాక్స్
శ్రీ రాఘవేంద్ర ఆటో జెరాక్స్
రాధా థియేటర్ ఎదురుగా
నెల్లూరు ఫోన్: 23649
లామినేషన్ సౌకర్యము కలదు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

# ఈవారంలోనే మంత్రివర్గ విస్తరణ

మంత్రి వర్గ విస్తరణకు ఈ వారంలో మంచి ముహూర్తం వుందని రాజకీయ పంచాంగ కర్తలు చెప్తున్నారు. జ్యోతిష్కుల ఊహాగానము అదే! ముఖ్యమంత్రి ఈరోజు (1వతేది)ఢిల్లీ వెళ్తున్నారు. బహుశా విస్తరణ అనుమతి పత్రం చేత పట్టుకొని రేపో, ఎల్లుండో విమానం దిగుతారు. ప్లీనరీ సూపర్ సక్సెస్‌తో ముఖ్యమంత్రి మాటకు ఢిల్లీలో ఎదురే లేకుండా పోయింది. ఆయన నోరు తెరచి అడగాలే కాని, కాదనే వాళెవరూ లేరక్కడ. విస్తరణ విస్తృత స్థాయిలోనే వుండబోతుందని అంచనా. రెండు రకాలుగానూ మార్పులు తీవ్రంగా వుండబోతాయి. ప్రభుత్వంలో భాగస్వాములై కూడా ప్రక్కలో బల్లెం వలె వ్యవహరిస్తున్న వారి భరతం పట్టడానికి ఇదొక అవకాశం. సంగీతం వెంకట రెడ్డి వంటి వారికి అప్పుడే భయం పట్టుకొన్నది. ఇట్లా రోజులు లెక్కపెడుతుడే మంత్రులలో చిత్తూరు, డాక్టర్ కుతూహలమ్మ మరొక ముఖ్యురాలు. రెవిన్యూ మంత్రి శ్రీ.డి.ఎల్. రవీంద్రరెడ్డి పేరూ ఉద్వాసన జాబితాలో విన్పిస్తున్నది కాని, అది వట్టి ఊహాగానం గానే మిగిలిపోవచ్చు. రవీంద్రరెడ్డి ఎంత రాజశేఖరీయుడైనా, ముఖ్యమంత్రికి అయిష్టుడు కాదు. పైగా రవీంద్రరెడ్డి తొలగింపు అసమ్మతీయుల కేకలకు వేదిక కల్పిస్తుందే తప్ప, వేడి తగ్గించదు. పోర్టుఫోలియో మార్పు జరిగితే జరగవచ్చు. వెంగారెడ్డి తొలగింపు ప్రచారం సైతం అటువంటిదే నంటారు.

కొత్తమంత్రులలో నెల్లూరీయుల కెవరకైనా అవకాశం వుంటుందా అన్నది ప్రశ్న. అదంత సులభంగా సమాధానం చెప్పగల ప్రశ్నకాదు. పసల పెంచలయ్య ఈసారి ఖాయం అనే ధీమాతో వున్నారు. ఆయన ఆశ అడియాశ కాదనే భావిస్తాము.

* * *

ప్లీనరీ నిర్వహణపై ముఖ్యమంత్రిని ఢిల్లీ పెద్దలందరూ ఆకాశానికెత్తేస్తున్నారు. ప్రధాని కూడా ఈ అభినందన పరంపరలో భాగస్తుడు కావడం గమనార్హం. సభలు బ్రహ్మాండంగా జరపడంతో పాటు, సభల పేరిట నిధుల దండకం చేయనందుకు ప్రధాని ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా ప్రశంసించారట. ఏ వర్గంనుంచి కూడా నిధులు దండారన్న ఆరోపణ రాకపోవడం ఢిల్లీ వారిని విస్మయ పరిచింది.

పంచాయితీ రాజ్ మునిసిపల్ ఎన్నికలపై ఒకటి రెండు వారాలలోనే ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావచ్చునని వార్త. హైకోర్టు మధ్యంతర తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్ళే ఆలోచన పరిశీలనలో వున్నప్పటికీ, ఎన్నికలు జరిపేస్తే పోతుందన్న అభిప్రాయం నేతలలో కల్గుతున్నది. పార్టీ టిక్కెట్లు లేకుండా ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నికలు జరిపిస్తే గెల్చిన వారందరూ తమ వారే అవుతారని, ఎమ్మెల్యేలూ ఇష్టారాజ్యంగా ప్రవర్తించకుండా వుంటారని ముఖ్యమంత్రికి సలహా ఇస్తున్నారు. ఎన్ని కలు లేకుంటే స్థానిక సంస్థలూ పరోక్షంగా ఎమ్మెల్యేల పెత్తనంలోకి వచ్చేస్తాయి. అది వారికి రాజకీయంగా, ఆర్థికంగా కూడా బలం చేకూరుస్తుంది. ఎమ్మెల్యేలు అంత బలపడడం ముఖ్యమంత్రికి క్షేమం కాదని హితుల హితబోధ. పైగా ఎన్నికలు ప్రకటిస్తే, ఆరు నెలలపాటు ఎమ్మెల్యేలు అసమ్మతి, గిసమ్మతి మర్చిపోయి తమ తమ నియోజక వర్గాలకు పరిమితమైపోతారు. ప్రభుత్వ నిర్వహణకు ప్రశాంతత లభిస్తుంది

ఎన్నికలు వాయిదావేసి, అధికారుల పాలనలో ఆరేడు నెలలు గడిపితే ప్రభుత్వానికి ఉపయోగం కాని, హైకోర్టు తీర్పు ప్రకారం, తెలుగు దేశం ఛేర్మన్లు, మండలాధ్యక్షులను పదవులలో వుండనిచ్చి వాయిదా వేయడంవల్ల పార్టీ నష్టపోతుంది! ప్రభుత్వం పరువు పోతుంది. అందువల్ల ముఖ్యమంత్రి నిర్ణయమూ ఎన్నికల నిర్వహణగానే వుండవచ్చు. ముహూర్తం పెట్టడమే తరువాయి.

జనార్దన రెడ్డి ముఖ్యమంత్రి అయి జూన్‌తో ఒకటిన్నర సంవత్సరం పూర్తవుతుంది. ఇంతకాలం ఆయన సమయమంతా పార్టీలో, ప్రభుత్వంలో ఎదురయ్యే చిక్కుల పరిష్కారానికే సరిపోయింది. పరిపాలనపై మనసు పెట్టి పనిచేసింది చాలా తక్కువ. ఉభయత్రా ప్రశాంతత నెలకొని వున్న ఈ సమయంలో నైనా పరిపాలనా పరంగా ప్రజలకు ఏదో ఒక ఉపకారం చేసి గుర్తింపు పొందడం అవసరమని ఆయన భావిస్తున్నారు. ఈ ఏడాదిన్నర సమయంలో చెప్పుకోదగ్గ పథకం కాని, అభివృద్ధి విధానం గాని ఏది

కొరవ 8 పేజీలో

ESTD. 1983 PHONE: 23538

నెల్లూరు సెంట్రల్ స్కూలు

రోహిణి నగర్ ( ముత్తుకూరు రోడ్డు )
నెల్లూరు - 524 004 (AP)
(సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, న్యూఢిల్లీ వారి అనుబంధ సంస్థ)

*1992 - 93 విద్యాసంవత్సరమునకు*

*Jr. KG. మరియు S.K.G. తరగతులకు అడ్మిషన్లు ప్రారంభమైనవి.*

*I నుండి VI తరగతుల ప్రవేశము కొరకు అప్లికేషన్లు 1.5.92 నుండి ఇవ్వబడును.*

బాలబాలికలకు హాస్టలు
సౌకర్యము కలదు.

నెల్లూరు పట్టణములో నివసించు విద్యార్థులకు
బస్సు సౌకర్యము కలదు.

*– K S RAO*
*Correspondent*

జిల్లా వార్తలు

# కావలి రభస సద్దుమణగలేదు!

కావలి మెజిస్ట్రేట్ శ్రీ నాగేశ్వరరావు విషయంలో తలెత్తిన వివాదం ఇంకా రభసగానే వుంది. ఆయనపై పోరాటానికి అన్ని రాజకీయ పార్టీలతో ఒక ఐక్య కార్యాచరణ సంఘం ఏర్పరిచారు. 28తేది నెల్లూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాల అడ్వకేట్ పోర్టర్లు పెద్ద సంఖ్యలో కావలికి వచ్చి నిరసన ప్రదర్శన నిర్వహించారు. మెజిస్ట్రేట్ పోరడుడితో ఘర్షణపడి, తమ్ములు తిన్నట్లు చెప్పబడుతున్న కావలి పోర్టర్లు చంద్రయ్యకు మద్దతుగా పోర్టర్లందరూ ఉద్యమం నడుపుతున్నారు. పోలీసులు మాత్రం కళ్ళాలేక ప్రింగాలేక తటస్థ వైఖరితో కాలక్షేపం చేస్తున్నారు.

ఎవరైనా పెద్దలు చొరవ తీసుకొని ఈ రభసను సద్దు మణగ చేయకూడదా?

# రామాలయంలో రాపూరు బడి

### రాపూరు గుడిలో బడి

రాపూరు నార్త్ ప్రాథమిక పాఠశాలను రామాలయం చెట్ల క్రింద నడుపుతున్నారు. ఎండ ఎటు తిరిగితే విద్యార్థులూ అటుతిరుగుతూ పొద్దు తిరుగుడు పువ్వు ఆట ఆడుతున్నారు. వాన వస్తే బడికి సెలవు ఎండ ఎక్కువైతే విద్యార్థులకు విరామం

200మంది పిల్లలుండే పాఠశాల ఇది. 1985లో ప్రారంభించారు. మొదలు పెట్టడమే అద్దెకొంపలో; అది పూరిల్లు వానకు ఎండకు ఆ కొంప కాస్త కూలిపోయింది. తలదాచుకొను చోటిచ్చే నాథులెవరూ కన్పించ లేదు. స్కూలు మూయడం కంటే ఏదో ఒక రూపంలో నడపడమే నయమని అయ్యవార్లు గుడిని బడిగా మార్చారు.

స్వంత భవనం కట్టడానికి డబ్బు వుంది కాని, స్థలం లేదని మండలాధ్యక్షుల వారి ఉవాచ. మనసు పెట్టి వెతికితే, స్కూలు కట్టడానికి స్థలం దొరకని మహా నగరమా రాపూరు? మీరు విజంగా భవనం కట్టదలచితే చెప్పండి, స్థల దాతను నేను చూపిస్తానని మాట ఇచ్చారు. పెంచలకోన ఆశ్రమ నిర్వాహకురాలైన విజయేశ్వరీదేవి. ఆమె సంకల్పమైనా పిల్లలకు తలదాచుకొనే నీడ కల్పిస్తుందేమో చూడాలి!

### విద్యానగర్ కాలేజి వార్షికోత్సవం.

విద్యానగర్, ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కాలేజి వార్షికోత్సవం 19తేది జరిగింది. శ్రీ నేదురుమల్లి పద్మనాభరెడ్డి అధ్యక్షించారు. సెంట్రల్ పవర్ రిసర్చ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టరు డాక్టరు ఎం. రామమూర్తి ముఖ్య అతిథి మారు మూల గ్రామీణ ప్రాంతంలో ఇంతటి విస్తృత వసతులతో ఏర్పాటైన కాలేజిని చూసి ముగ్ధులైనారాయన. ప్రతిభ కల్గిన ఇంజనీర్లకు దేశంలో చక్కటి ఉద్యోగావకాశాలున్నాయని, ఎవరూ నిరాశ చెందనవసరం లేదని భరోసా ఇచ్చారు. కళాశాలలకు పారిశ్రామిక సంస్థలకు మధ్య సంబంధ బాంధవ్యాలేర్పరిచే ప్లేస్‌మెంట్ సెల్ అభివృద్ధి చేయాలని సూచించారు.

స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడు ఎస్. ఉమామహేశ్వర రెడ్డి స్వాగతించారు; ప్రిన్సిపాల్ డాక్టర్ జి. ప్రభాకర రావు నివేదిక చదివారు; విద్యార్థి సంఘం కార్యదర్శి పి. ఫణికుమార్ వందనాలు చెప్పాడు.

### తురిమెర్ల సాయిమందిరం

కలిచేడు సమీపంలోని తురిమెర్ల శ్రీ షిర్డిసాయి బాబా మందిరానికి నూతన పాలకవర్గం ఎంపికైంది. గౌరవాధ్యక్షుడుగా శ్రీ పెసల సుబ్బరామయ్య, అధ్యక్షుడుగా శ్రీ కందేరి కృష్ణయ్య, ఉపాధ్యక్షుడుగా శ్రీ రాపూరు వెంకయ్య, కార్యదర్శిగా శ్రీ నల్లపనేని బాలయ్య, కోశాధికారిగా శ్రీ దుగ్గొట్ల రాధయ్య ఎంపికైనారు.

### కుల్లూరు కృతజ్ఞత

కుల్లూరు గ్రామానికి ఆర్‌టిసి బస్ సౌకర్యం కల్పించిన రవాణా

కొరవ 7 పేజీలో

# అమాయక పౌరుల కొంప ముంచుతున్న నెల్లూరు షేర్ బ్రోకర్లు

షేర్ల వ్యాపారం చూసి భ్రమసి, వేలం వెర్రిగా ఎగబడినందుకు ప్రతిఫలం నెల్లూరీయులు అప్పుడే అనుభవిస్తున్నారు. దేశంలో షేర్ల పతనం నెల్లూరు పై కూడా ప్రభావం చూపుతున్నది. వేలకు వేలు పెట్టిన షేర్ల ధరలు పడిపోవడంతో జనం గగ్గోలు మంటున్నారు. అది అనివార్య పరిణామమే కాని, రాత్రికి రాత్రి లక్షాధికారులమై పోతామనే దురాశతో ఎగబడిన ఈ అమాయక పౌరులకు నెల్లూరు షేర్ బ్రోకర్లు మరింత అన్యాయం చేస్తున్నారు.

నెల, రెండు నెలల ఇవతల నెల్లూరులో వీధికి ఒకటి లెక్కన పుట్టగొడుగుల వలె షేర్ బ్రోకర్ ఆఫీసులు పుట్టుకొని వచ్చాయి. సంఘం ఏర్పడింది. ఎవరి గుర్తింపూ లేని ఆ సంఘంలో సభ్యత్వ రుసుమే 45 వేలకు పెరిగింది. ఒక చిన్న అంగడి కొట్టు అద్దెకు తీసుకొని బోర్డు తగిలించగలిగిన వారంతా షేర్ బ్రోకర్లయి పోయారు. ఆ మాయాబజారులో ఏ మాత్రం పరిచయం లేకున్నా పౌరులను మభ్య పెట్టి షేర్లు కొనిపించారు. ప్రతి బ్రోకర్ ఆఫీసులోనూ రెండు టేబుళ్ళ, ఒకటి షేర్ల అమ్మకాలకైతే, రెండవది పెట్టుబడి పెట్టే ఫైనాన్స్ వ్యాపారానిది! ఖర్మ చాలక ఆఫీసులోకి అడుగు పెట్టిన వారికి అప్పు ఇచ్చి, వారి షేర్లు అమ్మారు.

ఇంత వరకైతే ఫర్వాలేదు. షేర్ల పతనం ప్రారంభమైనప్పటి నుంచి పలువురు బ్రోకర్లు ప్రజల నెత్తిన టోపీ పెట్టుస్తున్నారని ఆలజడిగా వుంది. ఒక ధర నిర్ణయం చేసుకొని, షేర్లు కొని ప్రక్కరోజు రేటు పడిపోయిందని తెలియగానే, ఈ షేర్లు మాకు వద్దని తిరిగి ఇచ్చేస్తున్న వారి సంఖ్య చాలా ఎక్కువగా వుంది. షేర్ వ్యాపార

### అప్పుడే పతనం ప్రారంభమైంది

నియమానికి పూర్తి విరుద్ధమైన ఈ పచ్చి మోసానికి బ్రోకర్ల సంఘం నిర్వాహకులలో కొందరే పాల్పడుతున్నట్లు ఆరోపణ. డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్లతోనూ కొందరు మోసపోయారని వినికిడి. అన్యాయం జరిగిందని ఏడ్చుకోవడం తప్ప, ఎవరి మీదా ఎవరూ ఫిర్యాదు చేయలేని పరిస్థితి. నెల్లూరులోని ఒక్క షేర్ బ్రోకర్‌కూ స్టాక్ ఎక్స్ఛేంజిలతో సంబంధం లేదు. ఎవరికీ ఎటువంటి గుర్తింపూ లేదు. అటువంటి వారిని నమ్మి మోసపోయిన వారికి న్యాయం చేసేందుకు ఏ చట్టమూ లేదు. బ్రోకర్ ఆఫీసులు నిర్వహించే వారి

కొరవ 7 పేజీలో

# ఉత్తరక్రియలు



నా భార్య

## లేబూరు ప్రమీలమ్మ

29.4.92 తేది బుధవారం పరమపదించినది. ఆమె ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తున్నాము.

### ఉత్తరక్రియలు

8.5.92 తేది శుక్రవారం – నిలుపు

9.5.92 తేది శనివారం – ఎత్తురేవు

బుచ్చిరెడ్డిపాళెంలో మా స్వగృహమున జరుగును.

లేబూరు రఘురామిరెడ్డి

కుమారులు

రవికుమార్ రెడ్డి, నరేంద్ర కుమార్ రెడ్డి

కోడలు

రాధిక మరియు కుటుంబసభ్యులు

నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు !

# సినిమాలలో సెక్స్ కోసం మురళీమోహన్ పోరాటం ?

నేటి తెలుగు చిత్రాలలోని అశ్లీలభోరణులను, విశృంఖలవిరితనాన్ని గర్హిస్తూ, అలాంటి చౌకబారు చిత్రాల ప్రదర్శనను ప్రతిఘటించాలని మన రాష్ట్రంలో వాడవాడలా 'అశ్లీలతా ప్రతిఘటన వేదిక' వంటి సమాజాలు ముందంజ వేస్తుంటే నటుడు మురళీమోహన్ "సెన్సార్ నిబంధనలను సడలించాలి" అని పేర్కొనడం ఎవరికైనా నవ్వు తెప్పించక మానదు. ఈమధ్య సెక్స్ అనేది యూనివర్సల్ థీమ్ అయింది. వీడియో కేసెట్లలో, స్టార్ టి.వి.లో సైతం శృంగారపరమైన సినిమాలు ప్రదర్శింప బడుతున్నాయి. అందువల్ల మన చిత్రాలలో కూడా సెక్స్ ఉండడం అంత పొరపాటేమీ కాదు. సమాజపరంగా ఎప్పటికప్పుడు వస్తున్న పరిణామాల దృష్ట్యా సెన్సార్ నిబంధనలను సడలించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అంటూ తిరుబడిగా ఉన్న ఈ నటుడు సాగించే 'ఒంటరి పోరాటానికి' విరగబడి నవ్వని వారెవరూ ఉండరు. 'ఊరిదంతా ఒకదారి అయితే, ఉలిపికట్టెది ఒక దారి' అన్నట్లుంది అతడి ధోరణి. ఇది నిజంగా అయన మనస్ఫూర్తిగా అంటున్న పల్కులో లేక 'వార్తల్లో వ్యక్తి'గా సినిమా వారపత్రికలలో ఇతర ప్రముఖులతో పోటీ వేయడానికి అంటున్న మాటలో- అయన సన్నిహితులకే అర్థంకాకుండా ఉందట!

## 'సామ్రాట్ అశోక' మే 15న విడుదల

మే28 ఎన్.టి.ఆర్. పుట్టిన రోజు. మే26నుంచి28వరకు తెలుగు దేశం పార్టీ దశమ వార్షిక మహానాడు జరుగుతుంది. అందుకు ముందుగా మే15న "సామ్రాట్ అశోక" చిత్రాన్ని విడుదల చేయడానికి ఎన్.టి.ఆర్. ట్రస్టు నిర్ణయించింది. గతంలో "బ్రహ్మర్షి విశ్వామిత్ర" చిత్రానికి విపరీతమైన పబ్లిసిటీ ఇవ్వడంతో అంచనాలు

తల్లక్రిందులైన విషయాన్ని గుర్తుంచుకొని, ఈ కొత్తచిత్రం విషయంలో జాగ్రత్త వహిస్తున్నారు. ఎన్.టి.ఆర్; భానుమతీ రామకృష్ణ, మోహన్ బాబు,లక్ష్మి, వాణీ విశ్వనాథ్, సత్యనారాయణ, గుమ్మడి, రామకృష్ణ, రంగనాథ్, ధూళిపాళ, బి.సరోజాదేవి,స్వప్న,రాజకుమారి నటించారు. ఛాయ; మోహన్‌కృష్ణ. సంగీతం;

పద్దెనిమిది నెలల తర్వాత నేను నటిస్తున్న చిత్రం ఇది. తల్లి చనిపోతే నలుగురు చెల్లెళ్ళ ఆలనాపాలనా చూస్తూ, తల్లిలా పెంచేపాత్ర. ఈ సమాజంలో బ్రతకడం కోసం నేటివి ఆయుధంగా ఉపయోగించే డైనమిక్ క్యారెక్టర్. అందుకే ఒప్పుకున్నాను అంది సుహాసిని. సుజయా మూవీస్" అక్క



రౌడీఇన్స్‌పెక్టర్‌లో బాలకృష్ణ

ఎం.ఎస్.విశ్వనాథన్. కథ, స్క్రీన్‌ప్లే,కూర్పు, దర్శకత్వం; ఎన్.బి.రామారావు.

### సుహాసిని నటించే "అక్క మొగుడు."

"అమ్మ-చిత్రం అనంతరం

మొగుడు" చిత్రంలో ఈమెతో పాటు డాక్టర్ రాజశేఖర్, • దివ్యవాణి, కిన్నెర, కోట శ్రీనివాసరావు, మల్లిఖార్జున రావు తదితరులు పాల్గొంటున్నారు. మాటలు; గణేశ్‌పాత్రో;పాటలు;వేటూరి.

సినిమా పేర్లగొర్రెదాటుకు ప్రతిరూపం

# మాధవయ్య గారి మనుమడు

"సీతారామయ్య గారి మనవరాలు" చిత్రం విజయవంతమైన తర్వాత, దాదాపు అదే మాదిరి పేరుతో కొన్ని చిత్రాలు తయారయ్యాయి. "సీతారత్నంగారి అబ్బాయి", "మాధవయ్య గారి మనవడు" - పేర్లతో చిత్రాలు నిర్మించారు. ఏదైనా ఒక పేరుతో ఒక చిత్రం విజయవంత మైందీ అంటే ఇక అదే పేరును కాస్త అటూ ఇటూ మార్చి, చిత్రాలకు పేరు పెట్టేస్తున్నారు. ఒక పేరులోనే కాదు ఎవరైనా ఒక హీరో నటించిన చిత్రం బాగా ఆడిందనుకోండి- ఇక నిర్మాతలు, దర్శకులు ఆ హీరో వెంటబడతారు. అంతా గొర్రెదాటు పద్ధతైపోయింది. ఒరిజినాలిటీ ఏకోశానా కనిపించటం లేదు.

అక్కినేని నాగేశ్వర రావు విషయాన్నే తీసుకోండి. సీతారామయ్య గారి మనమరాలు చిత్రంలో ఆయన వయసుకు తగ్గ ముసలి పాత్రలో సీతారామయ్యగా తనకు తానే సాటిగా నటించారు. అంతే, నిర్మాతలు, దర్శకులు, ఆయన ఇంటి ముందు తిష్ట వేశారు. వరుసగా ఆయన వయసుకు తగ్గ పాత్రల్లో ఆయన్ను యిరికించటం ప్రారంభించారు. "రగులు తున్న భారతం" లోను, ఇప్పుడు "మాధవయ్య గారి మనవడు" లోను ముసలి పాత్రల్లోనే నటింపజేశారు. నాగేశ్వర రావు వరకు తన పాత్రల్లో బాగా నటించినా చిత్రాలు మొత్తం మీద దెబ్బతిన్నాయి. దీనికి కారణం గుడ్డిగా ఏదో ఒక దాన్ని నమ్మి వ్యక్తి ఆరాధన జరపడమే. ఇలా జరుగుతున్నంత కాలం నిర్మాతలూ బాగుపడరు. సినిమా రంగమూ రాణించదు.

"మాధవయ్య గారి మనవడు" చిత్రంలో నాగేశ్వర రావు, తన పాత్ర పరిచయమైనప్పటి నుంచి, ముసలి తాత మాధవయ్యగా కాకుండా వయసులోని కుర్రవాడిలాగా, మనవళ్ళతో ఆడటం, పాడటం, కులకటం సరదాగా సహజంగా సాగించారు. చిత్రం మొదటి భాగంలో మాధవయ్య పాత్ర ప్రాధాన్యతను సంతరించు కుంటుంది. అందువల్ల నాగేశ్వర రావు చిత్రం ప్రథమ భాగంలో బాగా ఉషుతో నటించారు. చిత్రం రెండవ భాగంలో మాధవయ్య పాత్ర ప్రాముఖ్యత తగ్గింది. దాంతో నాగేశ్వర రావూ మరుగున పడ్డారు. ఉన్నంతలో నాగేశ్వర రావు బాగా నటించినా, చిత్రం మొత్తం మీద పేలవంగా వుండటం, ఈ చిత్రం నాగేశ్వర రావు పేరును చాలా దిగజార్చింది.

చిత్రం పేరు "మాధవయ్య గారి మనవడు" అయినా, ఇందులో మాధవయ్య గారికి ఇద్దరు మనవ

**చిత్రసమీక్ష**

గ్రిద్దలూరు గోపాలరావు

ళ్ళున్నారు. ఒకతను వంశీ కృష్ణ, మరొకతను వంశీమోహన్ ఈ మనవళ్ళిద్దరికి తండ్రి ఒకడే. అతడి పేరు విక్రం. కాని తల్లులు వేరు. వంశీ కృష్ణ తల్లి, విక్రం పెళ్ళి చేసుకున్న భార్య. వంశీ మోహన్ తల్లి, విక్రం పెళ్లి చేసుకోని భార్య. వంశీ కృష్ణ, వంశీమోహన్ ఒకే పోలికలో వుంటారు. పరిస్థితుల ప్రభావంతో ఒకరి కొకరు చాలా దూరంగా వుండి ఒకరి విషయం ఒకరికి తెలియకుండా పెరుగుతారు. వంశీ కృష్ణ మెతక. వంశీ మోహన్ కొంత బిరుసు. వంశీకృష్ణ మాధవయ్య తాత ముద్దుల మనవడుగా ఎదుగు తుంటాడు. వంశీమోహన్ తల్లి దగ్గర పెరుగుతూ మాధవయ్య తాత మీద కక్ష పెంచుకుంటాడు.

వంశీ కృష్ణ, వంశీ మోహన్ ఇద్దరూ ఒకే రూపురేఖల్లో వుండటంతో, ఒకే పోలికలో వుండే యిద్దరు హీరోల కథలా నడుస్తుంది చిత్రం. వంశీ కృష్ణ ఒక ప్రమాదంలో చనిపోతాడు. ఇది అదనుగా తీసుకొని వంశీమోహన్

కొరవ 11 పేజిలో




## ఉత్తరక్రియలు

కొండా కృష్ణారెడ్డిగారు

దామరమడుగు

20.4.1992 తేది అకస్మాత్తుగా మాకు దూరమై భగవంతునికి చేరువైనారు.
వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

వారి ఉత్తరక్రియలు

**6.5.1992** తేది బుధవారం – నిలుపు
**7.5.1992** తేది గురువారం - ఎత్తురేపు
దామరమడుగు గ్రామంలో మా స్వగృహమున జరుగును.
బంధుమిత్రులు తెలియగోరుతాము.
భార్య : ప్రభావతమ్మ, కుమారుడు, కోడలు : రాజశేఖర్ రెడ్డి, పద్మజ
మనమరాలు : శ్రావ్య
సోదరులు : కోటారెడ్డి – శ్యామలమ్మ, వెంకురెడ్డి, శ్రీనివాసులరెడ్డి – సుజాతమ్మ

# సింహపురీయులకు సిరి మల్లె వారి ఆహ్వానము

సింహపురి, రాయలసీమ వాసులచే భాగ్యనగరంలో ప్రారంభించబడి స్వల్ప వ్యవధిలో అద్భుత విజయాలుసాధించి ఖాతాదారుల మన్ననలను చూరగొన్న మా సిరిమల్లె చిట్స్ అండ్ ఫైనాన్స్ ప్రై లిమిటెడ్ వారి నెల్లూరు బ్రాంచిని
మే నెల 8 వ తేది 1992 శుక్రవారం ఉదయం 9.45 నిమిషములకు

## ఆనం రామనారాయణ రెడ్డి గారు

(ప్రియతమ యువనాయకులు).

సూర్యకాంప్లెక్స్, 16/484, మొదటి అంతస్తు, పొగతోట, నెల్లూరు నందు ప్రారంభించెదరు.

ఈ సంవత్సరం జనవరిలో మేము ప్రారంభించిన సిరిమల్లె వారి సూపర్ సేవింగ్ స్కీమ్ కు ప్రజల నుంచి వచ్చిన స్పందన మరువలేనిది మరిచిపోలేనిది.

సిరిమల్లె నుంచి సిరుల పంట: అనే ఓ అద్భుత డిపాజిట్ పథకము మా బ్రాంచి ప్రారంభం రోజునే ప్రారంభించబోతున్నా మని తెలియచేయుటకు సంతోషిస్తున్నాము.

ఆరువేల రూపాయలు జమ చేయండి
అది ఇంతై ఇంతింతై పదహారేళ్ళలో
పది హేడింతలై ఒక లక్షా
రెండు వేలవటం తలచి మురిసిపోండి

పదహారేళ్ళు మీరు ఉంచలేకుంటే
నాలుగేళ్ళలో రూ. 12 వేలు
ఎనిమిదేళ్ళలో రూ. 24 వేలు
పన్నెండేళ్ళలో రూ. 48 వేలుగా తీసుకోండి
పదహారేళ్ళయితే రూ. 96 వేలు ప్లస్ బోనస్
మరో 6 వేలు కలసి రూ. 1 లక్షా 2 వేలు తీసుకోండి.

సిరిమల్లె వారి చిట్స్‌లో చందాదారులుగా చేరి ఉచిత కానుకలు స్వీకరించండి.

| | | |
|---|---|---|
| చిట్ విలువ రూ. 1,00,000 | రూ. 4000 | 25 నెలలు |
| చిట్ విలువ రూ. 50,000 | రూ. 2000 | 25 నెలలు |
| చిట్ విలువ రూ. 25,000 | రూ. 1000 | 25 నెలలు |
| చిట్ విలువ రూ. 15,000 | రూ. 500 | 30 నెలలు |

# సిరిమల్లె చిట్స్ అండ్ ఫైనాన్స్ ప్రై లిమిటెడ్

రిజిష్టర్ ఆఫీస్ : 6-2-967/16, రాజభవన్ రోడ్, ఖైరతాబాద్, హైదరాబాద్, ఫోన్: 35197.

---

## 27.4.92 తేదిన మా ఆహ్వానాన్ని మన్నించి




# కెసినా బార్ & రెస్టారెంట్

A/C

హోటల్ సింహపురి
రైల్వే స్టేషన్ రోడ్, నెల్లూరు-2





ప్రారంభించిన

## గౌ. పి.వి. ప్రసన్న రెడ్డి గార్కి

( చీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్, రాఘవ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ )

మరియు ప్రారంభోత్సవానికి విచ్చేసి మమ్మాశీర్వదించిన మా మిత్రులు, శ్రేయోభిలాషులందరికీ ఇవే మా హృదయ పూర్వక కృతజ్ఞతాంజలు శాకాహారులకు ప్రత్యేక భోజన వసతి కలదు.

మీ

## పి. ధనుంజయ రావు & పార్టనర్స్

R.R. Ads., ✆ : 22024 p.p.